నీటి కష్టాలు

మరికల్, సెప్టెంబర్ 25 : వర్షాకాలంలోనూ తాగునీటి కష్టాలు ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. పదేండ్లు నట్టింట్లో వచ్చిన నీళ్లు ఎనిమిది నెలలుగా అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీళ్లు మండలంలోని చాలా గ్రామాల్లో రావడం లేదు. ఎల్లిగండ్ల లో ఐదారు రోజులుగా నీళ్లు రాకపోవడంతో అనేక తంటాలు పడుతున్నారు. బిందెలను తీసుకొని పొలాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. కొందరు మోటరు సైకిళ్లపై తాళ్లతో బిందెలను కట్టుకొని తెచ్చుకుంటున్నట్లు వాపోతున్నారు.

ఎలిగండ్లలో స్కూటీపై బిందెలతో నీళ్లు తీసుకొస్తున్న గ్రామస్తుడు

సత్యశోధక్ స్ఫూర్తితో పోరాడుదాం

మాట్లాడుతున్న ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కృష్ణ

ఊట్కూర్, సెప్టెంబర్ 25 : దేశంలో మతోన్మాదం, కుల నిర్మూలన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్‌ను స్ఫూర్తిగా తీసుకుని పోరాటం చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, డివిజనల్ కార్యదర్శి సలీం పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని బిజ్వారం శ్రామిక భవనంలో జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ సభకు సలీం హాజరై మాట్లాడారు. దేశంలో మతోన్మాదం, మహిళలపై హత్యాచార ఘటనలు, హింస పెట్రేగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుల నిర్మూలనను కాంక్షించి జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాపంథ పార్టీ నాయకులు నర్సింహా, సిద్ధు, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు విడుదల చేయాలి

వినతిపత్రం అందజేస్తున్న ఒప్పంద ఉద్యోగులు

మక్తల్, సెప్టెంబర్ 25 : సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద ఉద్యోగుల వేతనాలు విడుదల చేయాలని నారాయణపేట బాలికల గురుకుల పాఠశాల కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ యామినికి బుధవారం వినతిపత్రం అందజేశారు. నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు ఇవ్వకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఒప్పందఉద్యోగులు అంజప్ప, రాజు, అలివేలు, వెంకటరెడ్డి, వినాయక్, నర్సింహులు, భవానీ, సంయుక్త, సునీత, నాగశేషమ్మ, రేవతి, పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయంలో వేడుకలు జరుపుకొంటున్న ఫార్మాసిస్టులు

ఫార్మసిస్టుల పాత్ర కీలకం

నారాయణపేట, సెప్టెంబర్ 25 : దవాఖానల్లో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకమైనదని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫార్మసిస్టులు ఆరోగ్య, రక్షణ రంగాల్లో, ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫార్మసీ అధ్యక్షుడు మునావర్ అలీ, వైద్యులు శైలజ, రాఘవేందర్‌రెడ్డి, ఫార్మసిస్టులు సూర్యకాంత్ పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

మరికల్, సెప్టెంబర్ 25 : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మరికల్‌యువక మండలి భవనంలో బుధవారం చిన్నారులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించినట్లు డాక్టర్ కిరీటి తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహేశ్వరి, సువర్ణ పాల్గొన్నారు.

నీటి సరఫరాపై శిక్షణ

జడ్చర్ల, సెప్టెంబర్ 25 : భగీరథలో తాగునీటిని సరఫరా చేసే సహాయకులకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణఇచ్చారు. కార్యక్రమంలో డీఈఈ అర్చన, ఎంపీడీవో విజయకుమార్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 25-09-2024

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ కె.ప్రహ్లాదచారి తండ్రి కె.దత్తాత్రేయచారి, ఇం.నెం. 1-39, క్రిస్టియన్‌పల్లి, మర్లు, మహబూబ్‌నగర్ జిల్లా గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మహబూబ్‌నగర్ మండలం, క్రిస్టియన్‌పల్లి, H/o మహబూబ్‌నగర్ గ్రామ పంచాయతీ, గ్రామ శివారులో గల భూమి సర్వే నెం.131/అ/అ/2 లో గల ప్లాటు నెంబర్ 7/C, విస్తీర్ణం 150.00 చ.గజములు గల ప్లాటుకు సంబంధించిన ఒరిజనల్ లింక్ డాక్యుమెంట్ (1) 3579/2022 (2) 9061/2021, (3) 2645/2020, (4) 2137/2020 పై నాలుగు డాక్యుమెంట్స్ మర్లు నుండి నా యొక్క ప్లాటు వున్న క్రిస్టియన్‌పల్లి వెళ్ళే మార్గంలో పడిపోయాయి. పై డాక్యుమెంట్స్ ఇప్పుడు నా క్లయింట్ వద్ద అభ్యముగా లేవు. ఇట్టి విషయమై తగు చర్య నిమిత్తం సంబంధిత పోలీసువారికి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. కావున తెలియజేయడ మేమనగా, ఇట్టి ప్లాటుపై ఎవరికైనా వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలు తదితరములు ఏమైనా అభ్యంతరాలు, హక్కులు, క్లెయిలు ఉన్నయెడల క్రింది చిరునామాలో ఏడు (7) రోజులలో తమ అభ్యంతరాలను హక్కులను తగు దస్తావేజులతో సంప్రదించగలరు. మరియు ఎవరికైనా ఇట్టి దస్తావేజులు దొరికినచో క్రింది చిరునామాలో ఇవ్వగలరు. భవిష్యత్తులో వచ్చు ఏదైనా న్యాయపరమైన చిక్కులు, వివాదాలు నివారించుటకు ఇట్టి బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

పై కనపరచిన భూమి యొక్క హద్దులు

తూర్పు: ప్లాట్ నెం. 6/C, పడమర: 30.00 ఫీట్ల రోడ్డు
ఉత్తరం: ప్లాట్ నెం. 7/B, దక్షిణ: సర్వే నెం.131.

D. SUDARSHAN GOUD B.Sc., L.L.B., Advocate
H.No.20-2-41, Ramnagar, Mahabubnagar. Cell 9849105079

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన J. Rajesh S/o Balya Naik, aged 24 years, Occ: Business, R/o H.No. 5-11, Gollabandathanda, Bandameedipally, Mahabubnagar, **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of House No.15-4-74, 15-4-74/1, an extent of 233.25 Sq.yards ground floor RCC 454.33 Sq.fts, ACC plinth area 370.42 Sq.fts., situated within the limits of Bandameedipally, Gollabanda thanda, Mahabubnagar Dist., **Bounded by: East:** House of Megya Naik, **West:** House of Bheemla Naik, **North:** Land of others, **South:** 12 ft. road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Vijayalaxmi W/o Laxminarayana, aged 45 years, Occ: Pvt. Clinic, R/o H.No.1-9-100/A, Simhagiri, Mahabubnagar **Applicant / Borrower,** N. Karthikeya S/o Laxminarayana, aged 22 years, Occ: Student R/o H.No. 1-9-100/A, Simhagiri, Mahabubnagar **Co-applicant / Property holder.** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of plot No.43 an extent of 150 sq.yards, in Sy.No.433/A1, situated within the limits of Jadcherla Village and Mandal, Mahabubnagar Dist. **bounded by: East:** Plot No.44, **West:** Plot No.42, **North:** Plot No.62, **South:** 30 ft. road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

భూ సేకరణ వేగవంతం చేయాలి

- **నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 25 : జిల్లాలో భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాజీవ్ ఎత్తిపోతల పథకం ఫేజ్-1 కింద 82.35 ఎకరాల భూసేకరణ పనులకు సంబంధించిన నష్టపరిహారం డబ్బులు రైతులకు అందాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ ఎత్తిపోతల, కోయిల్‌సాగర్ పాజెక్టుల కింద ఆయకట్టు గురించి చర్చించారు. భూ సేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భూసేకరణ వెరిఫికేషన్ చేయాలన్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఎస్‌డీసీ అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్..

అక్టోబర్ ఒకటిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26 నుంచి వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో 'వృద్ధుల గౌరవం వారి ప్రేమ, శ్రేయస్సు' గురించి వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల ప్రణాళిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 26న వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, 27న వాకతాన్ ర్యాలీ, 28న తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు, 29న సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలకు తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టంపై అవగాహన, ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567పై అవగాహన సదస్సు, 30న అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్‌డే, అక్టోబర్1న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమఅధికారి జయ, సీడీపీవో వెంకటమ్మ, ఈవోశ్రీలత, క్షేత్రస్థాయి అధికారి సాయి పాల్గొన్నారు.

లక్ష్యాలు చేరుకోకపోతే వేతనాలు నిలిపివేస్తా

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేకపోతే వేతనాలు నిలిపివేస్తానని కలెక్టర్ సిక్తాపట్నాయక్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో సెర్ప్ కార్యాకలాపాలపై డీపీఎంలు, ఏపీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎంపీఎంల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. డీపీఎంలు ఏపీఎంల పనితీరుపై పర్యవేక్షణ చేయాలన్నారు. మాగనూరు ఏపీఎం పనితీరు బాగాలేదని, పనితీరు మార్చుకోకపోతే వేతనాలు నిలిపివేస్తానని హెచ్చరించారు. మదర్ యూనిట్, మొబైల్ ఫిష్, మిల్క్ పార్లర్ యూనిట్లను బ్యాంకు లింకేజీ ద్వారా గ్రౌండింగ్ చేయాలన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ మహిళా శక్తి యూనిట్లను పూర్తిచేయాలన్నారు. అన్ని మండల కేంద్రాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, అదనపు డీఆర్డీవో అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అనుసరించాలి..

జిల్లాలో లేఅవుట్లు మంజూరు చేసే విషయంలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో డిస్ట్రిక్ట్ లేఅవుట్ కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. లే అవుట్ల అనుమతుల జారీ విషయంలో అధికారులు అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. సమావేశంలో పీఆర్ ఈఈ హీర్యానాయక్, ఆర్ అండ్‌బీ డీఈఈ రాములు, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 25 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 29న పట్టణంలోని రాఘవేంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ హరినారాయణ భట్టడ్ తెలిపారు. బుధవారం ఆయన స్వగృహంలో వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. వైద్య శిబిరంలో స్త్రీ సంబంధిత వ్యాధులు, చిన్నపిల్లలకు సంబంధించి వ్యాధులు, ఎముకలు, చర్మం, చెవి, ముక్కుకు సంబంధించిన వ్యాధులపై ఉచితంగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట రూరల్, సెప్టెంబర్ 25 : ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్‌పై పట్టణంలోని గ్రౌండ్ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన నిర్వహించారు. జిల్లాసైన్స్ అధికారి భానుప్రకాశ్ మాట్లాడుతూ.. అక్టోబర్15 నుంచి ఇన్‌స్పైర్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6వతరగతి నుంచి పదోతరగతి వరకు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9440167947 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

నారాయణపేట, సెప్టెంబర్ 25 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్, మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బీసీ బాలుర హాస్టల్‌లో ఈనెల 27న హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి గర్జన సభ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పవన్, నాయకులు నరేశ్, భాను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణపేట రూరల్, సెప్టెంబర్ 25 : ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ల క్ష్మణ్ అన్నారు. బుధవారం పీఆర్‌టీయూ సర్వసభ్య స మావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

క్రీడల్లో రాణించాలి

ధన్వాడ, సెప్టెంబర్ 25 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాల మండల విద్యాధికారి గాయత్రి అన్నారు. బుధవారం ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బాలికలకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రకాశ్,హెచ్ఎం నరసింహయ్యచారి పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

భూత్పూర్, సెప్టెంబర్ 25 : మండలంలోని గ్రామాల్లో తాగునీటికి ఇ బ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ ఏఈ ఉమర్ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరాపై సమావేశం నిర్వహించారు. నీటిసరఫరాలో అంతరాయం కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై శిక్షకులు అవగాహన కల్పించారు.

మాగనూరులో..

మాగనూరు, సెప్టెంబర్ 25 : మిషన్ భగీరథ డీఈఈ శ్రీనివాసులు బుధవారం మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండలాల్లో పనిచేస్తున్న వాటర్‌మెన్లకు ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసులు, ఎంపీడీవో రహ్మాతుద్దీన్, ట్రైనర్లు పాల్గొన్నారు.

పీఈటీ మృతికి సంతాపం

భూత్పూర్, సెప్టెంబర్ 25 : మండలంలోని తాటిపర్తి జెడ్పీహెచ్ఎస్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌గౌడ్(58) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున గుండెపోటు తో మృతి చెందాడు. ఆయన మృతికి జీహెచ్ఎం సం గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం తెలిపారు.

పాఠశాలలో శ్రమదానం

ధన్వాడ, సెప్టెంబర్ 25 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో సాయిప్రకాశ్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని బుధవా రం చేపట్టారు. పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, హెచ్ఎం శ్రీనివాస్‌సాగర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

ఊట్కూర్, సెప్టెంబర్ 25 : విధుల్లో అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామచంద్రాచారి అన్నారు. బుధవారం చిన్నపొర్లఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నర్సింహా, రాయల్ హన్నా, కృష్ణమ్మ, భాస్కర్, శ్రీధర్‌ను సన్మానించి వీడ్కోలు పలికారు.

డ్యూటీ మీట్‌తో సామర్థ్యం మెరుగు

డ్యూటీమీట్‌లో భాగంగా హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

నారాయణపేట, సెప్టెంబర్ 25 : పోలీస్ డ్యూటీ మీట్‌తో వృత్తి పరమైన పనితీరు, సామర్థ్యం మెరుగుపరచుకునేందుకు ఉపయోగపడుతుందని ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో రాష్ట్రంలోనే మొదటిసారిగా పోలీసు అధికారులు, సిబ్బంది పోలీస్ డ్యూటీమీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైంటిఫిక్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్, డాగ్‌స్క్వాడ్ కాంపిటీషన్ నిర్వహించారు. అనంతరం ఎస్పీమాట్లాడు తూ చట్టం అమలు, అంతర్గత భద్రత నైపుణ్యం పెంపొందించడానికి, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం, దర్యాప్తుకోసం పోలీసుఅధికారులలో, సిబ్బందిని ప్రోత్సహించడం లక్ష్యంగా డ్యూటీమీట్ నిర్వహించామన్నారు. ప్రతిభ పోలీసులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తా మన్నారు. కార్యక్రమంలో అదనపుఎస్పీ రియాజ్ హుల్‌హక్, డీఎస్పీ లింగయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేశ్, సీఐలు చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, ఆర్ఐ నర్సింహ, ఎస్సైలు పాల్గొన్నారు.

ఎస్పీ యోగేశ్‌గౌతమ్

సొంత పిల్లల్లా చూసుకోవాలి

రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్

నారాయణపేట, సెప్టెంబర్ 25 : చిల్డ్రన్‌హోంలో ప్రతిచిన్నారిని సొంత పిల్లల్లా చూసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ సూచించారు. బుధవారం పట్టణంలోని చిల్డ్రన్‌హోంను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా చిల్డ్రన్‌హోంలో రికార్డులను, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించా రు. గదులు, పరిసరాలు, మరుగుదొడ్ల లో పరిశుభ్రత పాటించాలని, మెనూప్రకారం చిన్నారులకు భోజనం అందించాలన్నారు. వర్షాకాలం కాబట్టి పిల్లలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రిన్సిపల్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న పార్ట్ టైం టీచర్లు

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 25 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ టీచర్ల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని పార్ట్ టైం టీచర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు. బుధవారం సింగారం చౌరస్తా వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలల్లో పార్ట్‌టైం టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్‌కు వినతిపత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బస్వరాజ్, విజయ్, శ్రీనివాస్, రఘు, వాసు తదితరులు పాల్గొన్నారు.

నాన్‌టీచింగ్ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

నూతన అధ్యక్షుడు రామ్మోహన్‌జీని సన్మానిస్తున్న సిబ్బంది

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 25 : పాలమూరు విశ్వవిద్యాలయం నాన్‌టీచింగ్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రామ్మోహన్‌జీ ఎన్నికయ్యారు. బుధవారం పీయూలో నాన్‌టీచింగ్ ఉద్యోగులసంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ అధికారులుగా అధ్యాపకులు భూమయ్య, గౌస్‌మైనొద్దీన్, రవికుమార్, శ్రీధర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్‌భవనంలో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా బుర్రన్న, ఉపాధ్యక్షులుగా పర్వతాలు, రాగిణి, కోశాధికారిగా రాజేందర్, కార్యవర్గసభ్యులుగా మాధవి, జమీల్, శిరీష, ఆంజనేయులు, మణెమ్మ, శ్రీనివాసులు, మానస, అర్జున్, శోభారాణి, రాజేశ్ ఎన్నుకున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

బహుమతులు పొందిన విద్యార్థులు

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 25 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పంచాయతీరాజ్‌శాఖ ఈఈ నరేందర్‌రెడ్డి, డీవైఎస్‌వో శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్‌స్టేడియంలో జిల్లాస్థాయి యువజన సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. జానపద నృత్యంలో స్వప్న బృందం, జానపద గీతాలు శ్రావణిబృందం, జానపద నృత్యం నాగసాయి, వ్యాసరచనలో నిఖిత, పెయింటింగ్‌లో తబసుం, ఉపన్యాసంలో షభానాబేగం ప్రథమస్థానంలో నిలిచారు. వీరికి బహుమతులు అందించారు. వీరిని రాష్ట్రస్థాయి పాటీలకు పంపనున్నట్లు తెలిపారు.

ఎస్పీ బాలును ఆదర్శంగా తీసుకోవాలి

బాలు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నందూ నామాజీ

నారాయణపేట టౌన్/నారాయణపేట రూరల్ సెప్టెంబర్ 25 : నేటి కళాకారులకు ఎస్పీ బాలు ఆదర్శమని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందూ నామాజీ అన్నారు. ఎస్పీ బాలు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బాల కేంద్రంలో ఎస్పీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. అనంతరం టీడీపీ రాష్ట్రనాయకుడు ఓంప్రకాశ్ విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కాగా అప్పక్‌పల్లిలో కళాకారులు ఘనంగా నివాళులర్పించారు.

ఎంఈవోల బాధ్యతలు స్వీకరణ

నాగ్యనాయక్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నవాబ్‌పేట/మహ్మదాబాద్/మాగనూరు/ కృష్ణ/అడ్డాకుల, సెప్టెంబర్ 25 : నవాబుపేట ఎంఈవోగా నాగ్యనాయక్‌ను బుధవారం పీఆర్‌టీయూ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మహ్మదాబాద్ ఎంఈవోగా రాజునాయక్ బాధ్యతలు స్వీకరించారు. మాగనూర్‌లో జెడ్పీ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న మురళీ